జాతీయ ఐక్యత దినోత్సవం - యూనిటీ రన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా యూనిటీ రన్ కార్యక్రమంను మార్కాపురం పోస్టల్ సూపరిడెంట్ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మార్కాపురం హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు యూనిటీ రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ సయ్యద్ సుభాని, మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ఆధునిక భావాలు కలిగిన ప్రగతిశీల దర్శకుడు టి.కృష్ణ

విశాలాంధ్ర-అద్దంకి : ఆధునిక భావాలతో ప్రగతిశీల భావుకుడిగా పేరొందిన దర్శకుడు స్వర్గీయ టి.కృష్ణ అని ప్రముఖ సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక కేర్ అండ్ క్యూర్ హోమియో స్టోర్స్ ఆవరణలో జరిగిన ప్రతిభామూర్తులు-ప్రముఖ చిత్రాల సమీక్షా కార్యక్రమానికి హాజరైన సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు మాట్లాడుతూ చక్కని కథలతో పాటు, గాయకుడు, నటనతో చెక్కుచెదరని ప్రతిభను ప్రదర్శించిన టి.కృష్ణ గొప్ప దర్శకులు అన్నారు. ప్రతిఘటన,నేటి భారతం చిత్రాల గురించి చక్కని విశ్లేషణ చేశారు. అదే విధంగా తెలుగులో సంచలనం సృష్టించి 60 ఏళ్ళు నిండిన గుండమ్మ కథ సినిమా గురించి రచయిత చందలూరి నారాయణరావు ప్రసంగించారు. కార్యక్రమంలో సయ్యద్ మౌలాలి, మన్నం త్రిమూర్తులు, బాలు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నాయకుడు సురేష్‌కు ఘననివాళి

ఎస్టీయూ నాయకుడి భౌతిక దేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల ఎస్టీయూ నాయకుడు సురేష్‌కు సిపిఐ, ఎస్టీయూ నాయకులు తెలుగుదేశం నాయకులు ఘన నివాళి అర్పించారు. సురేష్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అయితే ఆయన భౌతిక ఖాయం వద్ద సిపిఐ, ఎస్టీయూ నాయకులు నివాళులు అర్పించారు. అంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్, మండల కార్యదర్శి బాణాల రామయ్య, నాగేశ్వరావు, తిరుమలయ్య, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎర్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బిసిహెచ్ వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చప్పిడి ఏడుకొండలు ఎస్టీయూ నాయకులు తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరీక్షన్ బాబు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-అద్దంకి : గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య కోరారు. శనివారం ఆయన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలసి నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు, కొరిశపాడు ఎత్తిపోతల పథకంకు సంబంధించిన సమస్యలను కలెక్టర్‌కు వివరించినట్లు కృష్ణచైతన్య తెలిపారు.

కోన రఘుపతికి కృష్ణచైతన్య పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి : ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకున్న మాజీ ఉప సభాపతి కోన రఘుపతిని శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య శనివారం బాపట్లలో రఘుపతిగారి నివాసంలో వైసీపీ సీనియర్ నాయకులు జిల్లా వైసీపీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణతో మర్యాదపూర్వకంగా కలసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

మెగా జాబ్ డ్రైవ్‌లో ఏడుగురు కేఆర్‌కే విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-అద్దంకి : జవహర్ నాలెడ్జి సెంటర్, కమీషనరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహ కారంతో ఈనెల 18న విజయవాడలోని ఎస్ఆర్ఆర్, సివిఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిం చిన మెగా జాబ్ డ్రైవ్‌లో స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 7గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు శనివారం తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను శనివారం కళాశాలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు అభినం దించారు.

భూసేకరణ ప్రక్రియలో అప్రమత్తతతో వ్యవహరించాలి

కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : భూసేకరణ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు నిశిత పరిశీలన, అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. నీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్, జాతీయ రహదారులకు చేపడుతున్న భూసేకరణపై రెవిన్యూ అధికారులతో శనివారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. వూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని శరవేగంగా సేకరించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సుంకేసుల, గొట్టిపడియ గ్యాపుల వద్ద కొంత భూమిని సేకరించాల్సి ఉందన్నారు. కాటంరాజు తాండా, గుండంచర్ల గ్రామాలలోని 682 నిర్వాసిత కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయింపులు చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన భూమిని కొనుగోలు చేయాలన్నారు. ఫిబ్రవరి నాటికి ప్రక్రియ పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికలతో అధికారులు ముందుకు సాగాలన్నారు. గొట్టిపడియలోని నిర్వాసిత కుటుంబాల విచారణ పక్కాగా నిర్వ హించాలన్నారు. సుంకేసుల, గుండంచర్ల పరిధిలో 530 కుటుంబాల వివరాలను పునఃపరిశీలిం చాలన్నారు. మృతులు, శాశ్వత వలసదారుల వివరాలపై సమగ్ర విచారణ జరిపి స్పష్టమైన నివేదిక సమర్పించాలన్నారు. గోగులదిన్నె, దేవరాజుగట్టు, ఒందుట్ల గ్రామాలలోని పునరావాస కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. అధికారులు ప్రణాళిక లేకుండా పనిచేస్తే ప్రజలు ఇబ్బంది పడతారన్నారు. ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న పునరావాస కాలనీలు పురోగతి లేకపోవడంపై కలెక్టరు ఆరా తీశారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించలేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం పనిచేయకుండా నిర్లిప్తంగా వ్యవహరిస్తున్న గుత్తేదారులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్నారు. అలాంటి గుత్తేదారులను బ్లాక్ లిస్టో పెట్టాలని కలెక్టరు ఆదేశించారు. భూసేకరణలో వి.ఆర్.ఓ.లపై ఆధారపడరాదని, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో విధిగా పర్యటించాలని కలెక్టరు స్పష్టం చేశారు. జాతీయ రహదారులు నిర్మించినప్పటికీ భూమి కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. కొన్ని ప్రాంతాలలో భూసేకరణ చేయడంలో అధికారుల నిర్లిప్తతను ఆయన ప్రశ్నించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో సహజ నీటి పారుదల వ్యవస్థను జాతీయ రహదారుల అధికార సంస్థ విస్మరిస్తోందన్నారు. ఎత్తు పల్లాలను కొలత వేయకుండా రహదారులు నిర్మించడంతో దిగువ ప్రాంతాలకు నీరు వెళ్లే అవకాశం లేక వర్షాకాలంలో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునుగుతున్నాయన్నారు. మరికొన్ని ప్రాంతాలలో గృహాలలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వాటిపై పునఃపరిశీలన చేయాలని ఆయన ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో 15 దేవాలయాలకు చెందిన భూమి సేకరించడంలో జాప్యం జరుగుతోందని ఆయన చెప్పారు.

పాత కేసుల్లో సీపీఎస్ ఉద్యోగులకు అరెస్టు వారెంట్లు హేయమైన చర్య

బీటీఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు

విశాలాంధ్ర-కనిగిరి : పాత కేసుల్లో సీపీఎస్ ఉద్యో గులకు తాజాగా అరెస్టు వారెంట్లు జారీ చేయటం హేయమైన చర్యని బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం వారెంట్లు జారీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ 2018 అక్టోబరు 2న ఉద్యోగులు దీక్ష చేప ట్టగా.. అప్పటి ప్రభుత్వం వారిపై కేసులు నమోదు చేసింది. ఆ చర్యను అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి వ్యతిరేకించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులపై పాత కేసులను వెనక్కి తీసుకుంటూ 2020 జులై 30న హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి కోర్టులో పూర్తి చేయాల్సిన కార్యక్రమాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో అరెస్టు వారెంట్లు జారీ అవుతున్నాయని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులకు అందజేసిన వారెంట్లు ఆపివేయాలని, కేసులు ఎత్తివేయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని కార్యరూపం దాల్చుతామని, అంతే కాకుండా వివిధ కారణాలతో ఆలస్యం చేయకుండ సిపిఎస్ ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర కోశాధికారి లక్కిపోగు ఆంథోని, కనిగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పవరపు ప్రేమ్ కుమార్, గొరిగే రంగారావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

విశాలాంధ్ర-బల్లికురవ : ప్రస్తుత వర్షాకాల సీజన్లో పశువులు, గొర్రెలలో విజృంభించే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జెడి డాక్టర్ హనుమంతరావు, డిడి డాక్టర్ రమేష్‌లు రైతన్నలకు సూచించారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అంబడిపూడి గ్రామ పశువైద్యశాల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అంబడిపూడి పశువైద్యశాలలోని పలు రికార్డులు పరిశీలించరు. ఈ కార్యక్రమంలో బల్లికురవ, సంతమాగులూరు మండలాలకి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివని ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలక మండల సభ్యులు, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. అలానే ఈకార్యక్రమాన్ని పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా కనిగిరి సర్కిల్ పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ముందుగా సీఐ పాపారావు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్సై ప్రసాదు, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎస్సై జి కృష్ణపావని, మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.2 వేల కోట్లతో అభివృద్ధి

- ఎమ్మెల్యే టీజేఆర్

అభివృద్ధి పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : నియోజకవర్గంలో 2వేల కోట్ల రూపాయలతో అభివృద్ధిని చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తెలిపారు. మండలంలోని ఎనికపాడు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పాలనాకాలంలో ప్రతి కుటుంబానికి 50వేల నుండి 5 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా చేయూతను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమాన్ని గాలికి వదిలారని విమర్శించారు. తమ వైసిపి పాలనాకాలంలో సంక్షేమ సంక్షేమ లతోపాటు అభివృద్ధి అభివృద్ధి పనులను చేపట్టిన చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి 33వేల గడపలను సందర్శించటం జరిగిందన్నారు. గ్రామంలో 660 గృహాలను సందర్శించారు. కార్యక్రమానికి ముందుగా 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు జడ్పిటిసి దుంపా రమణమ్మ ఎంపీపీ బి విజయ సొసైటీ చైర్మన్ దుంపా యలమందరెడ్డి గ్రామ సర్పంచ్ తలారి వెంకట్రావు ఎంపీటీసీ ఎల్ నాగేశ్వరరావు మండల తాసిల్దార్ శీలం శ్రీనివాసరావు ఎంపీడీవో డివస్వీ ప్రసాద్ ఏపీఎం బి.సుధాకర్ రావు మండల వ్యవసాయాధికారి పావని విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్రరెడ్డి, ఏపీవో వెంకట్రావు గ్రామ వైసీపీ నాయకులు తలారి కోటయ్య, కోతి కోటేశ్వరరావు, శివారెడ్డి, బి రామచంద్రరావు, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి శనివారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిం చారు. స్థానిక 19వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు 5 లక్షల రూపాయలతో 80 మీటర్ల మేర సైడు కాలువల నిర్మాణం, స్థానిక 24వ వార్డులో గడపగడపలో ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తిమేరకు 8 లక్షల రూపాయలతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అత్యవసరమైన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ సమగ్రాభివృద్ధే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్మన్ చిర్లంచర్ల క ృష?, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మశ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ గిరికుమార్, డిఈ సుభాని, ఏఈ ఆదినారాయణ, స్థానిక కౌన్సిలర్లు రంగలక్ష్మి, బస్వెట్టి నాగేశ్వరరావు, దొడ్డా భాగ్యలక్ష్మి, దూదేకుల ప్రసాద్, షేక్ సలీం, చిన్న షెక్షా, నాయకులు ముత్తారెడ్డి వెంకటరెడ్డి, పత్తి రవిచంద్ర, బూదాల సతీష్, దారివేముల బాబీ, ఉత్తంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ఆపన్నులకు ప్రాణదానం

విశాలాంధ్ర-కనిగిరి : రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచని ఎమ్మెల్యే బురామసూదన్ యాదవ్ అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పోలీస్ శాఖ వెన్నెముకని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల త్యాగాలు మరువలేనివి అన్నారు. రక్తదాన శిబిరంలో పోలీసులు, హోంగార్డులు, యువకులు మొత్తం వంద మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్యే పండ్లు శీతల పానీయాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ పాపారావు, ఎస్సై దాసరి ప్రసాద్, కృష్ణ పావని, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, చైర్మన్ అబ్దుల్ కఫార్, కౌన్సిలర్ రామణమైన ప్రశాంతి శ్రీనివాసులు, గుడ్ హెల్త్ రమేష్, సంఘ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఊపందుకున్న పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-బల్లికురవ : మండలంలోని అంబడిపూడి,వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు ఆయా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో శరవేగంగా చేస్తున్నారు.శనివారం ఎంపీడీవో సిహెచ్.కృష్ణ, ఐఓఆర్డి సీతామహాలక్ష్మి ఈ పనులను స్వయంగా పర్యవేక్షించారు. సైడ్ కాల్వల పూడిక విషయంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిస్థాయిలో నిషేధించినందున,నిషేధిత వస్తువుల వినియోగం వల్ల ప్రజలకు జరిగే అనర్థాలను వివరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా రోడ్లపై పశువులను కట్టేసిన,రోడ్ల పక్కన ఏరువుదిబ్బలు పోసిన, మురుగు కలవలు పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా లియాఖత్ పుట్టినరోజు

విశాలాంధ్ర - శింగరాయకొండ : వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ లియాఖత్ పుట్టినరోజు వేడుకలు శింగరాయకొండలో ఘనంగా జరిగాయి. సుందర్‌నగర్‌లోని కార్యాలయంలో లియాఖత్ పుట్టిన రోజు వేడుకలలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు కూనపరెడ్డి శివశంకర్, నజీర్, సవలం కోటేశ్వరరావు, రాయి వీరాస్వామి, సురేష్, తదితర వైసిపి ప్రముఖులు, నాయకులు పాల్గొని లియాఖత్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

వాహనదారులకు పోలీసుల అవగాహన

విశాలాంధ్ర - శింగరాయకొండ : వాహనదారులు ఖచ్చితంగా రోడ్డు నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటించి తీరాలని శింగరాయకొండ ఎస్ఐ ఫాతిమా తెలిపారు. స్థానిక రైల్వేరోడ్డు సమీపంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఆమె, వాహనదారులు ఖచ్చి తంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న కారణంగా ట్రాఫిక్ విషయంలో కఠిన నియమనిబంధనలు అమలు చేస్తున్నామని ఆమె వివరించారు. పోలీసుశాఖ విధించిన నియమనిబంధనలను తప్పకుండా వాహనదారులు పాటించాలని ఆమె కోరారు.

కలికివాయిలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర - శింగరాయకొండ : మండలంలోని కలికివాయి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను వైద్యఆరోగ్యశాఖ నిర్వహించింది. మండల వైద్యులు చైతన్యకృష్ణ తన సిబ్బందితో ఇంటిఇంటికి వెళ్ళి ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. వారికి తగిన విధంగా మందులు అందచేశారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ మసూద్‌అలీ, సిహెచ్ఓ అనూష, ఎఎన్ఎం పరంజ్యోతి,హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఇందిరాకోమలి, గ్రామసర్పంచ్ వెంకటరత్నం, ఎంపిపి అరుణ, యుపిస్కూల్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగుల చవితి పూజల్లో బాలినేని శచీదేవి

విశాలాంధ్ర-ఒంగోలు : నాగుల చవితి పర్వదిన సందర్భంగా శనివారం కేశవ స్వామి పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో జరిగిన సుబ్రహ్మణ్య స్వామి పూజలలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి పాల్గొన్నారు. శ్రీ ప్రసన్న చెన్నకేశవ దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి డి.రజనీకుమారి.ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రాప్రసాద్ బాబు ఆమెకి స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల అర్చకులు శంకరమంచి రామకృష్ణ శాస్త్రి, పరాంకుశం రమానాథాచార్యులు ఆమెచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె జంట ఆలయాల్లో జరుగుతున్న కార్తీక మాస పూజలు, భక్తులకోసం జరిగిన ఏర్పాట్ల గురించి వివరాలు తెలుసుకున్నారు. కార్తీక పౌర్ణమి రోజు మరింత విస్తృతమైన ఏర్పాటు చేయాలని, అత్యున్నతా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.

జాబితాలు సరిచూసుకోవాలి

వ్యవసాయ అధికారి సుధీర్ బాబు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మల్లపాలెంలో 2022 ఖరీఫ్ ఈ- క్రాప్ సంబంధించి జాబితాలు ప్రదర్శించారు. సోషల్ ఆడిట్ కోసం ఈ నెల 27 నుంచి 31 వరకు ప్రదర్శించడం జరుగుతుందని, కావున రైతులందరూ రైతు భరోసా కేంద్రంలో తమ పేర్లు చూసుకొని వాటిల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులకు తమ అభ్యంతరాలను తెలిపి సరిచేసుకోవాలని కే.సుధీర్‌బాబు మండల వ్యవసాయ శాఖ అధికారి మరియు జెడ్పిటిసి సభ్యులు ఆర్ వాగ్యానాయక్ తెలిపారు. సర్పంచ్ మంగినపల్లి సుబ్బయ్య, వైస్ సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, హాజీ సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. పుల్లలచెరువు మండలంలోని అన్ని ఆర్బికేలో రైతుల జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులందరూ తమ పేర్లు చూసుకొని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని మండల వ్యవసాయ అధికారి కే.సుధీర్‌బాబు తెలియజేశారు.

సామాజిక సేవలో కరణం అభిమానులు

విశాలాంధ్ర-చీరాల : సామాజిక సేవా కార్యక్రమాల్లో చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ అభిమానులు ఎల్లవేళలా ముందుంటారని బోయిన మోషే చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బోయిన మోషే అన్నారు. శ్రీ బోయిన మోషే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరణం వెంకటేష్ పుట్టినరోజు అగపే మల్టీ స్పెషాలిటీ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ రాజా సిల్వన్, బోయిన మోషే, నెహ్రూ బాబులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకెళ్లగానే సేవ భావంతో కరణం వెంకటేష్ బాబు పరిష్కరిస్తున్నారని అన్నారు. కరణం వెంకటేష్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిలా సేవా భావంతో మెలగాలని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు.

టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- రానున్న ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం తప్పదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ విజయం తథ్యం
- టీడీపీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర-మార్టూరు : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఎన్ని అడ్డంకులు సృష్టించిన విజయాన్ని ఎవరు ఆపలేరని టీడీపీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం బాపట్ల జిల్లా మార్టూరు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆర్.టి.ఎస్, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఓటర్ల వెరిఫికేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మూడేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమ పూర్తిగా నిలిచాయన్నారు. ప్రజలంతా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినందుకు కృతనిచ్చేయంతో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధిస్తుందని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. తెలుగుదేశం పార్టీకి గ్రామస్థాయిలో పటిష్టమైన క్యాడర్ ఉందన్నారు. సీనియర్ల సహకారంతో యువత పార్టీ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ విజయ పరంపర త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నుండే ప్రారంభం కావాలన్నారు. తెదేపా పార్టీ నుండి తూర్పు రాయలసీమ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొండపి శాశనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలను పీడించి రాక్షస పాలన సాగిస్తుందని ఈ రాక్షస పాలనకు చరమగీతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల తోటే మొదలవ్వాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెదేపాకు మంచి కార్యకర్తలు ఉన్నారని, క్రమశిక్షణతో పని చేస్తే విజయం తథ్యమని ఎక్కువ మంది అభ్యర్థులను ఓటర్లుగా చేర్పించి తమ విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు. పర్చూరు నియోజకవర్గ అబ్జర్వర్ సింహాద్రి యాదవ్, పోల్ మేనేజ్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజశేఖర్, ఆర్.టి. ఎస్ రాష్ట్ర కన్వీనర్ శ్రీదేవి, ఐటిడిపి కోఆర్డినేటర్ మనం శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, అధికార ప్రతినిధి పోలూరి సీతయ్య ఉన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి

రూ.2లక్షల ఆర్థిక సాయం

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : మార్కాపురం నియోజకవర్గ కేంద్రం పదవ వార్డులో నివాసం ఉంటున్న దోసకాయలపాటి ఆంజనేయులు ఈనెల 10వ తేదీన పెద్ద నాగులవరం రోడ్డులో ఉన్న గుండ్లకమ్మ వాగులో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. చనిపోయిన వ్యక్తికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త కోల్పోయి బాధలో ఉన్న కుటుంబానికి పరామర్శించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, ఇద్దరి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును బరాయిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా మార్కాపురం పట్టణంలోని ప్రముఖ పాఠశాల అయిన కమలా విద్యాసంస్థల ప్రిన్సిపల్ పుల్లయ్యకి రెండు లక్షల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు కలెక్టర్ దినేష్ కుమార్ పెద్దిరెడ్డి దాతృత్వానికి ప్రత్యేకంగా అభినందించారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శనివారం నాగుల చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్యంగా ముండ్లమూరు, పసుపుగల్లు పోలవరం, శంకరాపురం, వేంపాడు, ఈదర, భీమవరం, ఉల్లగల్లు, మారెళ్ళ, ఉమామహేశ్వరపురం, మక్కెనవారిపాలెం, తదితర గ్రామాలలో మహిళ భక్తులు ఉదయం నుండే ఉపవాస దీక్షతో గ్రామాల్లో గల పుట్టల వద్ద నైవేద్యాలతో నాగుల చవితి ఉత్సవాల నిర్వహించారు. ముండ్లమూరులోని బ్రహ్మంగారి దేవాలయంలో నాగ శిలలకు పసుపు కుంకుమ వేసి పాలాభిషేకం నిర్వహించారు. పుట్ట చుట్టూ ప్రదక్షిణం చేశారు. ఇళ్లల్లో కలిశాలు ఏర్పాటు చేసి ఎరుపు వస్త్రాన్ని ఏర్పాటు చేసి నాగేంద్ర ప్రతిమలు ఉంచి పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి గుడ్లు వేసి పూజలు నిర్వహించారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో డ్రైవర్లు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ఎస్సై సుబ్బరాజును కొమరోలు ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) సభ్యులు, ఆటో డ్రైవర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుబ్బరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటో డ్రైవర్లకు తన సహాయ సహకారాలు ఉంటాయని ఎస్సై సుబ్బరాజు తెలిపారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రసూల్ ఖాన్, చెన్నారావు, నరసింహులు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నో యాక్సిడెంట్ డే

విశాలాంధ్ర-కొమరోలు : ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు కొమరోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ.సుబ్బరాజు ఎడమకల్లు గ్రామ సమీపన అధికంగా యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రదేశంలో జెసిపీ సహాయంతో చిల్లచెట్లను తొలగించడం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో గాయపడి మరణించి అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని అందరూ కూడా వాహనాలు నడిపే సందర్భంలో జాగ్రత్తగా వివరించాలని, తగిన లైసెన్సులు, ఇన్సూరెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోపాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ దొంగల హల్‌చల్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ దొంగలు వాహనదారులను బెంబేలెత్తిస్తున్నారు. కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ, ఎన్జీవో కాలనీ, ఇందిరా కాలనీ, పామూరు బస్టాండ్, గార్లపేట రోడ్డులోని ఇళ్ళ ముందు ఉంచిన ద్విచక్ర వాహనాల్లోని పెట్రోలును రాత్రులు దొంగలిస్తు న్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలోని ద్విచక్ర వాహనాల్లోని పెట్రోలు దొంగలించారు. వారం రోజుల క్రితం ఇలాగే జరిగిన పోలీసులు పట్టించుకోకపోవడంతో పెట్రోల్ దొంగలు బరితెగిస్తున్నారని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు ఇంటి బయట పెట్టాలంటే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కనిగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరి మృతి - నలుగురికి గాయాలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంగయ్య

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామంలోని ప్రధాన రహదారిలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలైన సంఘటన జరిగింది. వివరాల్లోకెళ్తే చల్లగిరిగల గ్రామం ప్రధాన రహదారి వద్ద వేగంగా వస్తున్న కారు గేదెను ఢీకొనగా గేద రోడ్డుపై మృతి చెందింది. ఈ క్రమంలో వెనక నుంచి వస్తున్న మరొక కారు రోడ్డుపై ఉన్న గేదె కళేబరాన్ని వేగంగా ఢీకొనడంతో కారు అదుపుతప్పి రోడ్డుపై నడిచే వెళ్లే మంగయ్య (50) ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. కారులో ఉన్న నలుగురు గాయాలు కావడంతో కనిగిరి ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం స్థానికులు తరలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ సుందరరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల ను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో కే కొండయ్య అన్నారు. మండలంలోని పసుపుగళ్ళు, పెద ఉలగల్లు గ్రామాల సర్పంచులు వరగాని బాల సుందరరావు, జనమల నాగేంద్రం పిచ్చయ్య అధ్యక్షతన ఉపాధి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పసుపు గళ్ళ ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దాసరి పెదఅంజయ్య, పంచాయతీ కార్యదర్శులు మధుబాబు, శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్లు అశోక్, రూతమ్మ, నాయకులు రాఘవరెడ్డి, శివయ్య, హనుమంతరావు పాల్గొన్నారు.

మహిళల హక్కులను పరిరక్షించాలి

ప్రసంగిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రావమ్మ

విశాలాంధ్ర-జరుగుమల్లి : మహిళపై జరుగుతున్నా అత్యాచారాలు, అన్యాయలపై మహిళలకు సరైన న్యాయం జరగాలని వారి హక్కులను పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య వారు జరుగుమల్లి మండల పైడిపాడు గ్రామం నందు శనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రావమ్మ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని పసి పిల్లలపై జరుగుతున్నటువంటి అత్యాచారాలను అరికట్టాలని మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ వాళ్లందరికీ మద్దతుగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, కొండేపి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి వీరారెడ్డి, జరుగుమల్లి మండల కార్యదర్శి గద్దల బాలకోటయ్య, కొండేపి కార్యదర్శి లక్ష్మి, అదేవిధంగా జి గోవిందమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు గడువు పెంచండి

ఎమ్మెల్సీ అభ్యర్థి వీర భద్రాచారి ఈసీకి లేఖ

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలకు ఓటు నమోదుకు ఇచ్చిన గడువు నవంబర్ 7 నుండి మరో పదిరోజులు పెంచాలని తూర్పు రాయల సీమ చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి బహుజన, మేధావుల కూటమి అభ్యర్థి జి.వీరభద్రాచారి ఎన్నికల సంఘంకు లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఓటు నమోదు శాతం చాలా తక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల పట్టభద్రుల ప్రాధాన్యతల కోసం సమయం పెంచాలని లేఖలో కోరినట్లు తెలిపారు. అంతేకాక ఆన్ లైన్ సర్వర్లు మొరాయిస్తున్నాయని, తహశీల్దార్ కార్యాలయాల్లోకూడా కొన్ని చోట్ల ప్రత్యేక సెల్ పెట్టకపోగా, సమాచారం ఇచ్చే వ్యవస్థలు కూడా ఈ మూడు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులు మా దృష్టికి వచ్చినట్లుగా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో అత్యధిక ప్రజల భాగస్వామ్యానికిఅవకాశం ఇచ్చి, ఎన్నికలు పారదర్శకంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వీరభద్రాచారి తెలిపారు.

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : త్వరలో జరగబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని తహసిల్దార్ వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటర్ల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 7వ తేదీ లోగా ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకొనే విధంగా గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు .పాత ఓటర్ల లిస్టు రద్దు కావడంతో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విష్ణు సూపర్ దెండెంట్ దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉన్నత భవిష్యత్తు

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థులు తమ విలువైన కాలాన్ని సద్వినియోగంచేసుకొని కష్టపడి చదివితే ఉన్నత భవిష్యత్ ఉంటుందని విజ్ఞాన భారతి విద్యాసంస్థల ఎండి తలసిల భుపేంద్ర అన్నారు. విజ్ఞాన భారతి స్కూల్ పూర్వ విద్యార్థిని గుద్దంటి వెంకట కావ్యశ్రీ మద్రాసు ఐఐటీలో సివిల్ ఇంజినీరింగ్లో సీటు సాధించిగా స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మన్నెపల్లి బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ రాదా కృష్ణారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కావ్యశ్రీ ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. తదనంతరం కావ్యశ్రీకి పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో జనసైనికులు

విశాలాంధ్ర-చీరాల : సామాజిక సేవలో జనసైనికులు ముందు వరుసలో ఉంటారని జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. శనివారం చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గూడూరి శివరామ ప్రసాద్ మాట్లాడుతూ బుధవారం ఓడరేవులో జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ నాయకులు నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరౌతారని అనంతరం స్థానిక మత్సకారులు, చేనేతలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. సాయంత్రం జనసైనికుల ఆధ్వర్యంలో బహిరంగసభ జరుగుతుందని అనేక సందరాలేలో అసువులు బాసిన వారికి ఆర్థికంగా అండగా ఉండేందుకు చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు,పాలవలస శ్రీను పాల్గొన్నారు.

రేపు నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-చీమకుర్తి : నేత్ర వైద్య శిబిరాన్ని ఈ నెల 30వ తేదీన చీమకుర్తిలోని సిద్ద వారి వీధిలోని ఐసిటి కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్ నందు సర్వ నేత్రాలయ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు దిశ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దరిమడుగు నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ క్యాంపు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ మెడికల్ క్యాంపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని పరీక్షల అనంతరం ఉచితంగా మందులను ఇవ్వడం జరుగుతుందని చీమకుర్తి మండల మరియు చీమకుర్తి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సభ్యులు చేసుకోవాలని అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

శ్రీనివాసరావు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఐటిడిఎ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా త్రిపురంతకం సర్కిల్ కార్యాలయయ ఆవరణలో సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్త శిబిరం ఆపద్బాందు బ్లడ్ బ్యాంక్, ప్రభుత్వ వైద్యదికారి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు నాయక్ పర్యావేక్షణలో సాగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పోలీస్ శాఖ వెన్నెముకని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల త్యాగాలు మరువలేనివి అన్నారు. రక్తదాన శిబిరంలో పోలీసులు, హెూంగార్డులు, యువకులు మొత్తం 28 మంది రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన దాతలకు పండ్లు శీతల పానీయాలు, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సిఐ రాంబాబు, ఎస్సై వెంకట సైదులు, దొనకొండ యస్ ఐ అంకమ్మ, కుర్చేడు యస్ఐ శివనాగరాజు,ఇతర పోలీస్ సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

నాగులచవితి పూజల్లో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు : నాగులచవితి పర్వదినం సందర్భంగా ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద నాగేంద్ర స్వామి పుట్ట వద్ద రాష్ట్ర మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు నాగేంద్ర స్వామి పుట్టలో ఆవుపాలు సమర్పించి విశేష పూజలు ఆచరించారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

మాట్లాడుతున్న సర్పంచ్ కటికల రిబ్కా

విశాలాంధ్ర-వెలిగండ్ల : పంచాయతీ అభివృద్ధి పనుల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్ కటికల రిబ్కా అన్నారు. శనివారం మండలంలోని గుడిపాటిపల్లి సచివాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ క్రింద పనులను కొరకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ క్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ గుడిపాటి పల్లిని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరము కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నడూ లేనివిధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ టిఏ మనోహర్ సర్పంచ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి పాప బత్తిని నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సైకం వెంకటేశ్వర్‌రెడ్డి, డిడిఓ బండి కిరణ్, పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామ ప్రజలు సచివాలయ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలించాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ జాబితాను పరిశీలించుకోవాలని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి పోలింగ్ బూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి దొంగ ఓట్లు తొలగింపులకు, లేని ఓట్లు చేర్పులకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల ఓట్లు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ వారం రోజులు మాత్రమే ఉన్నందున ప్రత్యేక శ్రద్ధతో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్స్‌గా నమోదు చేయించాల్సిన బాధ్యత మండల బాధ్యులు తీసుకోవాలన్నారు. ముందుగా మండలంలోని దొడ్డ వెంకటపల్లి గ్రామంలో కోటపాటి శేషు గృహప్రవేశానికి ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ పోతురాజు వెంకట్రావును పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కోరే నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, మండల తెలుగుదేశం అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ ఎంపిటిసి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుత్తి మహేష్ ఉన్నారు.

లేఅవుట్లు పరిశీలించిన ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు గ్రామం వెళ్లే లేఅవుట్లను కొండేపి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి పరిశీలించారు. సచివాలయం నిర్మాణ పనులను అంగన్వాడి కేంద్ర రూముల పనులను పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని పాఠశాల లేఔట్లను పరిశీలించారు. మండల అభివృద్ధి అధికారి రజిత విద్యాశాఖ అధికారి చెంచు పున్నయ్య సచివాలయం సిబ్బంది ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేటి నుంచి రాయితీపై శనగ విత్తనాలు

విశాలాంధ్ర-నాగుప్పలపాడు : మండలంలో అన్ని గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో నేటి నుంచి రాయితీపై శనగలు అందజేయనట్లు ఏవో పి వెంకట్రావు తెలిపారు. జేజి 11వ రకం పూర్తి ధర కిలో రూ 64.56 కాగా 25శాతం రాయితీ పోను రూ.48.42 రైతు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కే ఏ కే- 2 రకం రూ.88.56 కాగా రూ.66.42 రైతు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

40రోజులు అన్నదానం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలం ముళ్లపాడు రోడ్ మిట్టమీదిపల్లిలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమమునందు చిన్న సుబ్బారావు కార్తీక మాసం సందర్భంగా ప్రజల ఆర్థిక సహాయ సహకారములతో 40 రోజులపాటు ఉదయం, మధ్యాహ్నం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వారి పేర్ల మీద భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య అంబవరం నారాయణరెడ్డి, మోడం పల్లె రంగస్వామి, శ్రీనివాసులు, సాలమ్మ పాల్గొన్నారు.

ఈ-పంట నమోదులో అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఈ పంట నమోదు వివరాలను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు వాటిలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వెంటనే అభ్యంతరాలు తెలపాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. విఠలాపురం గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదు వివరాలు ప్రదర్శనగా అందుబాటులో ఉంచి రైతుల నిర్దేశించి మాట్లాడుతూ 2022 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో భాగంగా ఈ పంట నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నమోదు వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. మండలంలో 4,314 మంది రైతులకు సంబంధించిన 11,578 సర్వే నెంబర్లకు గాను 11,623.84 ఎకరాల విస్తీర్ణంలో 64 పంటలకు సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పంట నమోదులో పొందుపరచబడిన వివరాలు సక్రమంగా ఉన్నవా, లేవా, గమనించి ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని వ్రాతపూర్వకంగా అభ్యంతరాలు తెలుపుతూ గ్రామ వ్యవసాయ సహాయకులకు అర్జీ రూపంలో అందించాలని ఆయన సూచించారు. అలాంటి అభ్యంతరాలను పరిశీలించి పొరపాట్లను సవరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠలాపురం గ్రామ రెవెన్యూ అధికారి సుజాత, ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ పాల్గొన్నారు.

రైతులపై అధికారులు ఒత్తిడి సరైన పద్ధతి కాదు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వ్యవసాయ బోర్లకు కరెంటు మీటర్లు బిగించాలని కొందరు అధికారులు రైతులపై ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని మండల టిడిపి అధ్యక్షుడు మద్దినేని హరిబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హరిబాబు మాట్లాడుతూ కరెంటు మీటర్లను తయారు చేసే ఆర్డర్‌ను కడప రెడ్లకు కట్టబెట్టి ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి రైతులను ఆదుకుంటే ఈ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇల్లు కట్టించకపోగా ఇంటి పన్ను చెత్త పన్ను కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. వచ్చే 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నార్నె మాధవిలత ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కంకణాల గోపికృష్ణ టిఎన్టియుసి బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.నారాయణ స్వామి చౌదరి ఉపాధ్యక్షుడు చెరుకూరు వెంకట సుబ్బయ్య టిడిపి నాయకులు పొన్నం ఇంద్రబాబు కందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం సకాలంలో అందించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం ఇచ్చిన పౌష్టికాహారం అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలకు సక్రమంగా అందించాలని వెలిగండ్ల ఐసీడీఎస్ సీడీపీఓ వై అంజమ్మ హెచ్చరించారు. శనివారం సీఎస్‌పురం మండల సెక్టారు మీటింగ్ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ నూతన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన మెనూ గురించి వివరించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలకు పరిశుభ్రమైన, బలమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే మండలంలో బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతుంటే వెంటనే తమ దృష్టికి కానీ పోలీసు వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం పార్వతి, ప్రాజెక్టు అసిస్టెంట్ వి సామేలు, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని 1,2 వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.20. లక్షలు మంజూరు కాగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఇటీవల కాలంలో గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 1,2 వార్డుల్లో ఎమ్మెల్యే అన్నా నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ, మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు లొక్కు రమేష్, గడ్డం భాస్కర్‌రెడ్డి, కాంట్రాక్టర్ శివ రంగారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం

విశాలాంధ్ర-మార్కాపురం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 26వ వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణలకు ప్రజలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కెపి మెడలో 14 అడుగుల భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ పట్టణంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నారని అన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతుండడం హర్షణీయమని అన్నారు. ప్రతి పేదింటికి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని, దీంతో ముఖ్యమంత్రి పాలనపై అన్ని వర్గాల్లో పూర్తిస్థాయిలో సంతృప్తి రావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కెపి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సెట్టి నాగేశ్వరరావు, కె.నగేష్, దారివేముల హర్షిత బాబీ, చాటకొండ చంద్రలు పాల్గొన్నారు.

చమన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-మార్కాపురం : పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తుదిశ్వాస వరకు రాజీలేని పోరాటాలను కొనసాగించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి చమన్ అని ఆయన కుమారుడు దూదేకుల ఉమర్ ముక్తర్ అన్నారు. శనివారం నాడు ఆయన అనంతపురం నుండి విజయవాడ వెళ్తూ మార్గమధ్యమైన మార్కాపురంలోని టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తాన్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఉమర్‌కు మస్తాన్ అనుచరులు, నూర్ బాష సంఘం నాయకులు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చమన్ చిత్ర పటానికి ఉమర్ ముక్తర్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ తన తండ్రి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం, అనంతపురం జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ప్రజలకు విశేషమైన సేవలు అందించారని గుర్తు చేశారు. తాను కూడా అదే బాటలో పయనిస్తానని అన్నారు. అనంతరం మస్తాన్ తన అనుచరులతో కలిసి ఉమర్ ముక్తర్ కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

బీసీలపై జగన్‌ది కపట ప్రేమ

- ఒక్క బీసీ కార్పొరేషన్ కైనా నిధులు కేటాయించారా?
- టీటీడీలో బీసీలు ఎంతమంది?
- టీడీపీ బిసి సెల్ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు బ్రహ్మయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : బీసీలపై జగన్ చూపిస్తున్నది కపట ప్రేమ అని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య అన్నారు. జగన్ బీసీలను ఉద్ధరించామని చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, ఒక్క బీసీ కార్పొరేషన్ కైనా నిధులు కేటాయించారా అని బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. బీసీలంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం అంటే బీసీలు. మూడున్నర సంవత్సరాల తరువాత జగన్ కు బీసీలు గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందని బ్రహ్మయ్య ఎద్దేవాచేశారు. బీసీలను జగన్ ఉద్ధరించిందేమీ లేదని, పేరుకు మాత్రం బీసీ పదవులు ఇచ్చి పెత్తనమంతా రెడ్లకు ఇచ్చారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఏం న్యాయం చేసిందో?, ఏ కార్యక్రమం చేశారో తెలపాలన్నారు. వైసీపీలో ఉన్న బీసీ నాయకులు బీసీలకు అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తున్నారు? సీఎం వద్ద ఎందుకు మాట్లాడలేకపోతున్నారని బ్రహ్మయ్య ప్రశ్నించారు. వైసీపీ 56 కార్పొరేషన్లు పెట్టి రిక్తహస్తం చూపింది. నిధులు ఇవ్వలేదు. గతంలో టీడీపీ బీసీలకు రుణాలు, పనిముట్లు ఇచ్చి ఆదుకుంది. వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ నిధులు రూ36 వేల కోట్లు దారిమళ్లించింది. ఆదరణ పథకాన్ని ఎందుకు రద్దు చేశారు?. టీడీపీ ప్రభుత్వం బీసీలకు కావాల్సిన పనిముట్లు ఇచ్చేది. టీడీపీకి బీసీలు మద్దతిస్తుంటే వారు అడ్డుగా ఉన్నారని బీసీలు మద్దతు ఇవ్వకూడదని భయపెడుతున్నారు. బీసీలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి 24 మంది బీసీ నాయకులను దారుణంగా చంపించారు. పోలీసు స్టేషన్ లలో వీటికి సంబంధించిన రికార్డులున్నాయి. 2,650 మంది బీసీలపై ఏ కారణం లేకుండా తప్పుడు కేసులు పెట్టారు. ఎన్టీరామారావు హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. దాన్ని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం 10 శాతం తగ్గించి 24 శాతానికి తెచ్చారు. దీంతో సుమారు 16,800 మంది బీసీలకు పదవులు లేకుండా పోయాయి. ఇది బీసీలకు చేసిన అన్యాయం కాదా? కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు వచ్చే నిధులను దారి మళ్లించారు. సర్పంచులకు ఎటువంటి అధికారాలు ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. సర్పంచులను నిర్వీర్యం చేశారు. గ్రామపంచాయతీలు కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఉన్నాయి. వారికి ఏ అధికారం లేకుండా చేశారు. వైసీపీ నాయకులు బీసీలకు సంజాయిషీ చెప్పాలి. 981 నామినేటెడ్ పదవుల్లో 742 పోస్టులు రెడ్డీలకు ఇచ్చారు. మిగతా కులస్థులేమయ్యారు?. 76 శాతం రెడ్లకిచ్చారు. ఆరుగురికి మాత్రమే నామినేటెడ్ పోస్టులు బీసీలకు ఇచ్చారు. ఇది అన్యాయం చేయడం కాదా? తిరుపతి తిరుమల దేవస్థానంలో 36 పోస్టుల్లో 11 మంది రెడ్లే. ముగ్గురు మాత్రం బీసీలు, వైస్ ఛాన్సలర్ లు 12లో 10 పోస్టులు రెడ్డీలకు ఇచ్చారు. ఒక పోస్టు బీసీలకు ఇచ్చారు. 42 మంది సలహాదారుల్లో 35 మంది రెడ్లే ఉన్నారు. ఒక్కరు మాత్రమే బీసీలున్నారు. విప్ లో ఒక్కరే. బీసీలున్న ప్రాంతాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోంది. తెలుగుదేశం బీసీలకు ఎంతో మేలు చేసింది. బీసీలకు అన్యాయం చేయొద్దు, వారి ఓట్లకు గాలం వేయొద్దు. బీసీలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అందరూ కలిసి ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టకపోతే బీసీల కు చాలా నష్టం జరిగే అవకాశం ఉంది. బీసీల నాయకులు ప్రాంతాల వారీగా ఐక్యంగా పోరాడాలని ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు నందికనుమ బ్రహ్మయ్య బీసీలకు పిలుపునిచ్చారు.

జాతీయ ఐక్యత వారోత్సవాలను జయప్రదం చేయండి

- ఎంపీడీవో నరసింహులు

విశాలాంధ్ర-తర్లుపాడు : జాతీయ ఐక్యత వారోత్సవాలు ఈ నెల 31వ తేదీ న ముగియనున్న సందర్భంగా మండలంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి తీసినఫోటోలను, వీడియో లను ఎగ్జిబిషన్ లాగా కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రదర్శించాలని తెలిపారు. ఈనెల 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలలో వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలపై ఎగ్జిబిషన్ప్రదర్శన తోపాటు, వ్యాస రచన, త్రీ రన్స్ పోటీలను ఉదయం ఏడు గంటల నుండి తొమ్మిది గంటలకు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా తర్లు పాడు, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు, మీర్జా పేట, తాడి వారి పల్లి గ్రామాల నుండి సుమారు 560 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. తర్లుపాడుకు నోడల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో ఎస్ నరసింహులు, మిగిలిన చోట ఆయా పంచాయతీల సెక్రటరీలు నోడల్ ఆఫీసర్లు గా వ్యవహరిస్తారన్నారు. ఈనెల 25 నుండి 31 వరకు జరుగుతున్న కార్యక్రమాలపై తీసినఅన్ని రకాల ఫోటోలను, వీడియోలను ఎంపీడీవో ఎస్ నరసింహులుకు మండల పరిధిలోని నోడల్ ఆఫీసర్లు అందరూ పంపిన యెడల వాటన్నింటినీ వెంటనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు ఎంపీడీవో ఎస్ నరసింహులు పంపించడం జరుగుతుందని తెలిపారు. చివరిగా దేశభక్తి పాటలతో, జాతీయ గీతాలాపనలతో కార్యక్రమాలను ముగించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది, మండల కేంద్రంలో ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ మిగిలిన ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చీరాల అభివృద్ధికి కలసి నడుద్దాం

విశాలాంధ్ర-చీరాల : గత కొంతకాలంగా చీరాల అభివృద్ధి కుంటుపడిందని, చీరలను అభివృద్ధి చేసేందుకు సామాజిక కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధి పథంలో నడిపిద్దామని ప్రభుత్వ వైద్య శాలలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, చీరాల అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. శనివారం చీరాల ఎన్జిఓ భవన్లో చీరాల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు చీరాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ చీరాలలోని అంబేద్కర్ భవనం రిజిస్టర్ ప్రజా సంఘాల సమావేశాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, బడుగు బలహీన వర్గాల ప్రధాన ప్రాంతమైన 31,32 వార్డుల ఉమ్మడి ప్రజా రహదారి ఆక్రమణలు తొలగించి ప్రజల ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చీరాలలోని ప్రజా రవాణా సంస్థ అయిన ఏపిఎస్ఆర్టీసి దగ్గరలో ప్రైవేటు వాహనాలు ఉండకూడదని రెండు కిలోమీటర్ల పరిధిలో ప్రయివేటు వాహనాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చీరాలలో తమిళనాడు ప్రభుత్వం నిషేధించిన డాయింగ్ యూనిట్లు పెరిగిపోయి భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయని ఇప్పటికే స్వచ్ఛమైన మంచినీరు దొరికే చీరాలలో ప్రజలు నీరు కొనుక్కొని తాగుతున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న కుందేరు వాగు, భూమి పరివాహ ప్రాంతాల్లో ఆక్రమణలు మొత్తాన్ని ప్రక్షాళన చేయాలని, ఆక్రమణ దారులు ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరి చీరాల ప్రజల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు. కుందేరులో మురుగునీరు బయటకు వెళ్లక దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ వంటి వ్యాధుల భారిన చీరాల ప్రజలు పడుతున్నారని కుందేరును శుభ్రపరచి మురుగునీరు సముద్రంలోకి వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకునేలా ఉద్యమాన్ని జరపాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జనసమైక్య నాయకులు మాచర్ల మోహనరావు, ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం, ఓరుగంటి రెడ్డి సమైక్య నాయకులు బక్క జయరామిరెడ్డి, చేనేత కార్మిక సంఘం నాయకులు మేడ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అచ్యుతుని బాబురావు,బీసీ ఫెడరేషన్ నాయకులు ఉటుకూరి వెంకటేశ్వర్లు, ముసలయ్య,రామేశ్వరం కుమార్,కెవిపియస్ నాయకులు జయరాజ్, ఏఎస్పీఎస్ రోశయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్, కోటేశ్వరరావు, చిరంజీవి, రామస్వామి, రమేష్, భగత్ సింగ్, ఇమ్మనియేలు తదితరులు పాల్గొన్నారు.

ఈడీ విశ్వనాథ్‌పై మంత్రి నాగార్జున బదిలీ వేటు!

- గోపాల్‌పై తప్పుడు కేసుల ఎత్తివేతకు హామీ ఇచ్చిన బాలినేని
- బదిలీ కాదు ఈడీని సస్పెండ్ చేయాలి
- దళిత సంఘాల ప్రెస్ మీట్లో నీలం నాగేంద్ర, సృజన్ మాదిగ

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాగేంద్ర

విశాలాంధ్ర-ఒంగోలు : దళితుడైన ఎస్సీ కార్పొరేషన్ డ్రైవర్ కొమ్ము గోపాల్‌రావుపై తప్పుడు కేసులు పెట్టిన ఈడి విశ్వనాథ్‌పై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున బదిలీ వేటు వేశారని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, కొమ్ము సుజన్ మాదిగలు తెలిపారు. కొన్ని నెలలుగా ఎస్సీ కార్పొరేషన్లో ఈడి - ఉద్యోగుల మధ్య వివాదం, అవినీతి ఆరోపణలు, పోలీస్ కేసులు, ఉద్యోగుల సస్పెన్షన్ల నేపథ్యంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం రాత్రి ఒంగోలుకు వచ్చారన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంట్లో దళిత నాయకులు నీలం నాగేంద్ర, కొమ్ము సృజన్ మాదిగలతో మాట్లాడి, కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో నీలం నాగేంద్ర, కొమ్ము సుజన్ మాదిగల ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ భవన్లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము సుజన్ మాదిగ మాట్లాడుతూ, 4 దశాబ్దాల ఎస్సీ కార్పొరేషన్ చరిత్రలో అధికారులకు ఉద్యోగులకు మధ్య ఏనాడూ విభేదాలు తలెత్తలేదన్నారు. పరస్పరం కేసులు పెట్టుకున్న సందర్భం రాలేదన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌కు చెందిన టీఎస్ విశ్వనాథ్ ఈడిగా వచ్చాకే ఎస్సీ కార్పొరేషన్లో వివాదాలు, పోలీస్ కేసులు చోటు చేసుకున్నా యన్నారు. ఉద్యోగస్తుల్ని అరే ఒరే అని పిలవడం, కుల వివక్షతో చూడటం, జీతాలు చెల్లించకపోవడం, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు చేయకపోవడం, ఉన్న గ్రాంటుని సొంతానికి వాడుకోవడంపై ఈడి మీద జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడమే ఉద్యోగులు చేసిన తప్పన్నారు. ఈడిని మందలించాల్సిన కలెక్టర్, ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశించకుండా, ఈడి చెప్పిన అబద్దాలను నమ్మడం వల్లే ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగుల్ని ఈడీ విశ్వనాథ్ బంతాట ఆడుకున్నా డన్నారు. 1 లక్ష 21 వేల రూపాయలతో సెల్‌ఫోన్ కొనుగోలు, ప్రైవేటు వెహికల్స్‌కి అక్రమంగా రెంట్ చెల్లించడం, తన సొంత కారుకి కార్పొరేషన్ నిధులనుండి పెట్రోల్ కొట్టించుకోవడం వంటి ఈడి అవినీతి అక్రమాలపై సాక్షాధారాలతో సహా తాను ఇచ్చిన ఫిర్యాదు మీద ఇంతవరకు విచారణ జరగలేదన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, కార్పొరేషన్లోని కోటి రూపాయల ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. గ్రాంటులో సుమారు 30 లక్షల రూపాయల బిల్లుల్ని ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. గ్రాంటు నుండి డ్రా చేసుకుంటూ, ఉద్యోగుల జీతాల్ని సి.ఎఫ్.ఎం.ఎస్.లో తీసుకోవాలని ఈడి చెప్పటంతో వివాదం మొదలైందన్నారు. డిపార్ట్మెంట్ వెహికల్ కు డీజిల్ కొట్టిస్తున్నట్టుగా బిల్లులు చెల్లించి ఆ డబ్బుతో, సంవత్సర కాలంగా ఈడి తన సొంత కారుకి లక్షలాది రూపాయల పెట్రోల్ పోయించుకున్నాడన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కి యాక్షన్ ప్లాన్ లేదు, బడ్జెట్ లేదు, గడిచిన మూడేళ్లలో ఏ ఒక్కరికి రూపాయి లోన్ ఇవ్వలేదన్నారు. పని లేని కార్పొరేషన్లో ఈడి వాడే వెహికల్ కు డీజిల్ పేరుతో లక్షలాది రూపాయలు చెల్లించడం వెనక ఉన్న అవినీతి జిల్లా కలెక్టర్ కు కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.డ్రైవర్ గోపాల్ తనపై పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసు రాజీ పడేలా ఒత్తిడి చేసేందుకు, గోపాల్ పై నెలవారి కిస్తీలు కట్టలేదని, రికవరీ పేరుతో కందుకూరు నుంచి ఇన్నోవా కారు తెచ్చి మాయం చేశాడని, డిపార్ట్మెంట్ వెహికల్ ఇంజన్ లో చక్కెర పోసాడని 2 తప్పుడు కేసులు పెట్టాడన్నారు. మాల - మాదిగల మధ్య చిచ్చు పెట్టాడన్నారు. ఈ నేపథ్యంలో దళిత సంఘాలు ఆందోళనకు సిద్ధం అవుతుండడంతో, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకొని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునతో మాట్లాడారన్నారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన మంత్రి నాగార్జున మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంట్లో దళిత సంఘ నాయకులతో సమావేశం అయ్యారన్నారు. మాజీ మంత్రి బాలినేనితో పాటు దళిత సంఘాల నాయకులతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకున్న అనంతరం మంత్రి నాగార్జున ఈడి విశ్వనాథ్ ను విజయనగరంకు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా ఎస్పీతో మాట్లాడి గోపాల్ పై ఈడీ పెట్టిన తప్పుడు కేసుల్ని కూడా తీసివేయిస్తానని మాజీ మంత్రి బాలినేని హామీ ఇచ్చారన్నారు. ఈడి విశ్వనాథ్ పై బదిలీ వేటు వేసినంత మాత్రాన సంతోష పడేది లేదని, ఈడి అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయించాలని మంత్రిని కోరామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జనరాజు పల్లి ఆంజనేయులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత సంఘ నాయకులు ఎద్దు రామారావు ఉన్నారు.

నేటి బాలికలే రేపటి ఆదిశక్తులు



విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9,10 తరగతిలో చదువుకునే బాలికలకు నడవడికపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రావణి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కనకదుర్గ, తర్లుపాడు మండల జడ్పిటిసి వెన్న ఇందిరా హాజరై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వలన భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురవుతాయని, వివాహం విషయంలో బాలికలు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. అదేవిధంగా కొల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో పరిస్థితులు బాగోలేదని బాలికలు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి నడవడికతో ముందుకు సాగాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆలనా పాలనా చూసుకునే విషయంలో ఎంతో జాగ్రత్త వహించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, బేబీ రాణి, ఝాన్సీ పాల్, మహిళా పోలీస్ శిరీష, సహృదయ ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ పరిశీలకుడిగా మురారి వెంకటేశ్వర్లు



విశాలాంధ్ర-తర్లుపాడు : ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకుడిగా మురారి వెంకటేశ్వర్లు నియమించడం పట్ల తర్లుపాడు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈయన తర్లుపాడు మండలం, మీర్జా పేట పంచాయతీలోని కారుమానుపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మురారి వెంకటేశ్వర్లు వైయస్సార్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి విధేయుడుగా, నమ్మిన బంటుగా, వీరాభిమానిగా, ఒక మంచి కార్యకర్తగా, మంచి వక్తగా వైఎస్ఆర్ పార్టీలో ఒక దళిత నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. దీంతో పార్టీలో మంచి గుర్తింపు పొందిన అనంతరం పార్టీ ప్రజల ఆమోదంతో మొదటిగా ఎంపీటీసీ ఎన్నికల్లో ఆయన భార్య తేరోజమ్మను ఎంపీటీసీ సభ్యురాలిగా గెలిపించుకున్నారు. దీంతో అంచలంచెలుగా మురారి వెంకటేశ్వర్లు రాష్ట్రస్థాయి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నామినేటెడ్ పదవికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఆయన భార్య కూడా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గాను కొనసాగుతున్నారు. అంతేకాక ప్రస్తుతం మురారి వెంకటేశ్వర్లు యొక్క పనితీరును గమనించిన పార్టీ నాయకులు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు ఎన్నుకోవడం జరిగింది.

వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని క్రిస్టియన్‌పాలెం చెందిన నిరుపేద మహిళ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో కొందరు ఈ విషయాన్ని చీమకుర్తి లైన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది బదరీ నారాయణ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత మహిళ వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, చలువాది పార్థసారథి, అత్యల దావీదు, జగదీష్ పాల్గొన్నారు.

మోటారుకు మరమ్మతులు

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీలోని 7వ వార్డు పరిధిలో ఈశ్వరమ్మ గుడి దగ్గర బోర్ మోటారు మరమ్మతులకు గురి కావడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా శనివారం మరమ్మతులు చేపించారు. మస్తాన్ వలికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-గిద్దలూరు : కార్తీక మాసం సందరంగా భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్రాలు సందర్శించేందుకు గిద్దలూరు డిపో నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం శ్రీశైలం, పంచరామానికి ఆర్టీసీ స్పెషల్ బస్సు సర్వీసులు నడపడం జరుగుతుందని, సోమవారం ఈ బస్సు బయలుదేరి ఒక రోజులో పంచరామం పుణ్యక్షేత్రంను దర్శించుకోవచ్చన్నారు.

కెరీర్ గైడెన్స్ క్లాసులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కెరీర్ గైడెన్స్ క్లాసులు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టరు ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఒంగోలు పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాల, పొదిలి మండలం ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో "కాఫీ విత్ కలెక్టరు" కార్యక్రమం నిర్వహించారు. కెరీర్ గైడెన్స్ తరగతులు ఒక అవకాశంలా భావించాలని, తద్వారా దీరికాలంలో కలిగే లాభాలను వారికి వివరించారు. విద్యార్థుల ఆశయాలు, అభిరుచులు, వారి కుటుంబ నేపథ్యం గురించి కలెక్టరు ఆరా తీశారు. చిన్న వయస్సులోనే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా వాటిని సాధించవచ్చన్నారు. లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలన్నారు. నూతన టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. బృందంగా ఏర్పడి చదవడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. ప్రతి పాఠ్యాంశాన్ని అర్థం చేసుకుని చదవాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టుల పై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధమవ్వాలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను కలెక్టరు సంతకం చేసి వారికి అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ భాస్కర్, సి.ఎం.ఓ. కొండారెడ్డి పాల్గొన్నారు.